పేదలంటే చంద్రబాబుకు చిన్నచూపు

- సీఎం జగన్‌తోనే బడుగుల అభ్యున్నతి
- ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి


పెద్దతిప్పసముద్రం : నవాబుకోటలో ప్రచారం చేస్తున్న ద్వారకనాథరెడ్డి


తంబళ్లపల్లె: ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్న కవితమ్మ


బి.కొత్తకోటలో వైఎస్సార్‌సీపీ ప్రచారం


రామసముద్రం : నరసాపురంలో ఎన్నికల ప్రచార దృశ్యం

పెద్దతిప్పసముద్రం : పేదలంటే చంద్రబాబుకు చిన్నచూపు అని తంబళ్లపల్లి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన మండలంలోని నవాబుకోట పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అడ్డుకునేందుకు ఈసీకి చంద్రబాబు ఫిర్యాదు చేయించి పైశాచిక ఆనందం పొందుతున్నాడన్నారు. ఎన్నికలకు ముందు మోసపూరిత హామీలివ్వడం, అనంతరం వాటిని గాలికొదిలేయడం బాబు నైజమన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే బడుగుల అభ్యున్నతి సాధ్యమన్నారు. కార్యక్రమంలో మహమూద్, శివన్న, గణపతిరెడ్డి, డ్రిప్ రమణ, రియాసత్ అలీఖాన్, సుబ్బరాం, అనసూయమ్మ, గిరీస్వామి, రవి, సీవీ రమణ, మంజునాథ్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, బాబురెడ్డి, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మునిరెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మీకర్‌రెడ్డి, సురేంద్ర, సుబ్బిరెడ్డి, వెంకటరెడ్డి, సందీప్, సాదిక్, అంజి పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నను సీఎంగా చేసుకోవాలి

తంబళ్లపల్లె : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకునే బాధ్యత మన అందరిపై ఉంది. మండలంలో జరిగిన అభివృద్ధి చూసి ఫ్యాను గుర్తుపై ఓట్లువేసి వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సతీమణి కవితమ్మ ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని కోటకొండ, ఎగువసుగాలి తాండాలలో సర్పంచులు అరుణమ్మ, తులసమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కవితల ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రపద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, ఎంపీపీ అనసూయమ్మ, సింగిల్‌విండో చైర్మన్ భార్గవరెడ్డి, మల్లయ్యకొండ చైర్మన్ మల్‌రెడ్డి, రఘుస్వామి, మల్లికార్జున, భాస్కర్, చంద్రశేఖర్, శంకర్‌నాయక్, పద్మనాభరెడ్డి, రామిరెడ్డి, రెడ్డెప్పనాయక్, సారంగనాయక్, రవిశంకర్‌రెడ్డి, నరసింహనాయుడు, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి సాధ్యం

బి.కొత్తకోట : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాగొండ ఖలీల్ అన్నారు. బుధవారం బి.కొత్తకోట నగర పంచాయతీలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆచరణ సాధ్యంకాని, హామీల మోసానికి పాల్పడే టీడీపీ మాటలు నమ్మవద్దని కోరారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.అయూబ్, మైనార్టీ సెల్ రాష్ట్రకార్యదర్శి మాలిక్, రాయల్‌సలీం, ప్రభాకర్‌రెడ్డి, జీవీ.రామకృష్ణ, నగీనా, అంజమ్మ, అజీమా, ఎస్ఎస్‌ఫయాజ్, చిన్నికృష్ణ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం

రామసముద్రం : వైఎస్సార్ సీపీ విజయం కోసం మంగళవారం రాత్రి ఊలపాడు పంచాయతీ నరసాపురం గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నిసార్ అహమ్మద్‌ను, ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మునిరెడ్డి, తిమ్మయ్య, రమణప్ప, రవి, చెంగప్ప, నారాయణ పాల్గొన్నారు.

రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడిద్దాం


బహుజనసేన చైతన్య సదస్సులో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్

మదనపల్లె : రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ, ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్న మతతత్వ పార్టీలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ అన్నారు. బహుజనసేన వ్యవస్థాపకులు శ్రీచందు ఆధ్వర్యంలో బుధవారం ఎస్సీ, ఎస్టీ క్రిష్టియన్ చైతన్య సదస్సు జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడిద్దామనే నినాదంతో చైతన్యసదస్సును ఏర్పాటుచేయడంపై నిర్వాహకులు శ్రీచందును అభినందించారు. త్వరలో జరగనున్న ఎన్నికలు కీలకమైనవన్నారు. ఎలాగైనా అధికారంలోకి రావాలనే యావతో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పడి, ప్రజల ముందుకు వస్తున్నాయన్నారు. ఇప్పటికే బీజేపీ నాయకులు ఎన్‌డీఏ అధికారంలోకి వస్తే... మైనారిటీలకు మతప్రాతిపదికన అమలుచేస్తున్న 4శాతం రిజర్వేషన్ ఎత్తివేస్తామని ప్రకటించారన్నారు. ముస్లింల మనోభావాలకు విలువ ఇవ్వకుండా, సమాజం వ్యతిరేకిస్తున్నప్పటికీ ఎన్‌ఆర్‌సీ, సీఏఏ చట్టాలను బలవంతంగా ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లింలకు అందుతున్న సంక్షేమం, ప్రయోజనాలు నిలిపివేస్తామని బాహాటంగానే చెపుతున్నారంటే, పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉందో ప్రజలే ఊహించుకోవాలన్నారు. ఇక టీడీపీ విషయానికి వస్తే అధికారం కోసం మతతత్వపార్టీ బీజేపీతో పొత్తు పెట్టుకుని, ముస్లింల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. 2104లో 100 పేజీల మేనిఫెస్టోలో 600 అబద్ధపుహామీలను గుప్పించి, ఒక్కటి నెరవేర్చకపోగా, మేనిఫెస్టోను వెబ్‌సైట్‌లో నుంచి మాయం చేశారన్నారు. 2024 ఎన్నికల్లో సూపర్‌సిక్స్ అంటూ అలవిగాని హామీలతో మరోసారి ప్రజలను మోసగించి, అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నాడన్నారు. బాబు హామీలను అమలుచేయాలంటే ఏపీ బడ్జెట్ సరిపోదన్నారు. వైఎస్సార్ సీపీ 2019 ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నింటినీ 99 శాతానికి పైగా నెరవేర్చి ప్రజల నమ్మకాన్ని నిలుపుకుందన్నారు. 2024లో రాష్ట్రంలో అమలుచేసిన సంక్షేమ పథకాలకే మరింత మెరుగులు దిద్ది చేయగలిగిన హామీలనే ప్రజల ముందుకు తీసుకువచ్చారన్నారు. జగనన్న చెపితే చేస్తాడనే నమ్మకం ఉండటంతో ప్రజలందరూ వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థిగా మైనారిటీ వర్గం నుంచి మాజీ ప్రభుత్వ ఉద్యోగినైన తనకు జగనన్న అవకాశం కల్పించారని, ప్రజలందరూ ఆశీర్వదించి ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించాలన్నారు. ఇతరపార్టీల నాయకుల్లా పట్టణంలో అరాచకాలు, రౌడీయిజం చేయడం తనకు తెలియదని, మదనపల్లె అభివృద్ధి తన బాధ్యతన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు డాక్టర్.ఏ.వి.సుబ్బారెడ్డి, వెలుగుచంద్ర, కౌన్సిలర్ ప్రసాద్‌బాబు, బహుజన సేన రూపక్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి వైఎస్సార్‌సీపీని గెలుపించుకుందాం


కదిరినాథునికోటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ములకలచెరువు : తంబళ్లపల్లె నియోజకవర్గం వ్యాప్తంగా ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి గెలుపించుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల కన్వీనర్ మాధవరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కదిరినాథునికోట పంచాయతీలో వారు ప్రజలను కలుస్తూ ప్రచారం చేశారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేసి గెలిపించాలని, సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలని కోరారు. కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీదే అన్నారు. కరపత్రాలు పంచుతూ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచు శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచు బాబు నాయుడు, నాయకులు భావయ్య, లక్ష్‌కుమార్‌రెడ్డి, రహంతుల్లాసాబ్ , సుభహాన్‌సాహెబ్, కోనంగి శ్రీనివాసులు, హనుమంతురెడ్డి, బాస్కర్‌రెడ్డి, మురళి ,గ్రామ ప్రజలు పెద్దెత్తున పాల్గొన్నారు.

ఆదర్శ డిపోగా తీర్చిదిద్దాలి

మదనపల్లె సిటీ : ఆర్టీసీ సిబ్బంది అందరూ కలిసి పని చేసి మదనపల్లి డిపోను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని స్థానిక ఆర్టీసీ.1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక డిపో కార్యాలయంలో ఆదర్శ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సిబ్బంది సహకారంతోనే డిపోకు మంచి ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. త్వరలో కొత్త బస్సు సర్వీసులు రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐ రేవతి, ఎమ్మెస్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం

మదనపల్లె సిటీ : ప్రపంచ తల సేమియా దినోత్సవం సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ సభ్యులు స్థానిక సంస్థ కార్యాలయంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు వ్యవస్థాపకులు అబూబకర్ సిద్ధిక్ తెలిపారు. కార్యక్రమంలో అంజద్, ఆనంద్, హరి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని గెలిపించండి


రోడ్‌షోలో ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, నాయకులు

పెద్దమండ్యం: పెద్దమండ్యం మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టున్న మండలంగా పేరును నిలబెట్టుకుంటోంది. మండలంలో ఎక్కడ వైఎస్సార్‌సీపీ కార్యక్రమం జరిగినా పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో హోరెత్తుతోంది. మండలంలోని వెలిగల్లు నుండి తంబళ్లపల్లె వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి రోడ్‌షో నిర్వహించారు. వెలిగల్లు నుండి తురకపల్లె, శిద్దవరం, వడ్డిపల్లె, కలిచెర్ల, పెద్దమండ్యం బస్టాండు కూడలి వరకు రోడ్‌షో జరిగింది. పెద్దమండ్యం బస్టాండు కూడలిలో ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ యండపల్లె శ్రీనివాసులురెడ్డి, కలిచెర్ల సింగిల్ విండో చైర్మన్ కడప సుధాకరరెడ్డిలు ప్రజలనుద్దేశించి మాట్లాడారు. కూటమి పేరుతో రాష్ట్రాన్ని విడగొట్టిన ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు ఒకే వేదికపైకి వచ్చి మోసపూరిత మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మరోసారి జరగబోయే ఎన్నికలలో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, జడ్పీటీసీ పీరమ్మ, మాజీ ఎంపీపీలు టి. రెడ్డిశేఖరరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో కుండపోత వర్షం

- 80 మి.మీ వర్షపాతం నమోదు
- హార్సిలీహిల్స్‌పైనా భారీ వర్షం


బడికాయలపల్లెలో దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్

బి.కొత్తకోట : బి.కొత్తకోటలో మండలంలో బుధవారం తెల్లవారుజాము భారీ వర్షాలు కురిశాయి. బి.కొత్తకోటలో 80 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవగా పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌పైనా భారీ వర్షం కురిసింది. బి.కొత్తకోటలో తెల్లవారుజాము రెండున్నర గంటలకు మొదలైన వర్షం తెల్లవారే దాక కురుస్తూనే ఉంది. భారీ వర్షానికి వీధులన్నీ జలమయమయ్యాయి. రెండు నుంచి మూడు అడుగుల ఎత్తులో వర్షంనీరు ప్రవహించింది. మురికినీటి కాలువల్లో వర్షంనీరు పట్టక్రపై వీధుల్లో ప్రవహించడంతో చెత్త చెదారంపై వీధుల్లో నిండిపోయింది. ఈ వర్షాలకు కుంటలు, చెరువుల్లోకి నీళ్లు చేరాయి. పంటలకు నష్టం వాటిల్లినట్టు సమాచారం అందలేదని వ్యవసాయశాఖ అధికారులు చెప్పారు. ఈ వర్షాలతో విద్యుత్‌శాఖకు నష్టం వాటిల్లింది. బి.కొత్తకోటలో పలుచోట్ల విద్యుత్ సరఫరా లైన్లు తెగిపోవడంతో సరఫరా నిలిచిపోయింది. ఉదయం 9 గంటలకు సరఫరా పునరుద్ధరణ అయ్యింది. గట్టులో రెండు, బడికాయలపల్లెలో మూడు, బి.కొత్తకోటలో మూడు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీనితో ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. గట్టులో రెండు, చలిమామిడిలో ఒకటి, బడికాయలపల్లెలో రెండు, బీర ంగిలో ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు నష్టంవాటిల్లింది. దీనితో రూ.2.50 నుంచి రూ.3 లక్షల వరకు నష్టం వాటిల్లిందని డిస్కం ఏఈ గిరిబాబు తెలిపారు. వీటిని పునరుద్ధరించామని తెలిపారు. కాగా అధికవేడితో మండిపోతున్న పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌పై భారీ వర్షం కారణంగా వాతావరణం చల్లబడింది. చాలాకాలం తర్వాత భారీ వర్షం కురవడంతో వేడి తగ్గింది.

గాలీవానకు నేలకొరిగిన మొక్కజొన్న పంట


గాలీవానకు నేలకొరిగిన మొక్కజొన్న పంట

ములకలచెరువు : మండలంలో బుధవారం తెల్లవారిజామున గాలీవాన బీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులు సైతం పెద్ద ఎత్తున ప్రజలను హడలెత్తించాయి. సుమారుగా మూడు గంటల పాటు కురిసిన వర్షం 49.4 మీ.మీగా నమోదైంది. పర్తికోట పంచాయతీ కన్నెమడుగుపల్లెకు చెందిన బాలక్రిష్టారెడ్డికి చెందిన మొక్కజొన్న తోట నేలకొరిగింది. అక్కడక్కడ గాలికి చెట్ల కొమ్మలు సైతం నేలకొరిగాయి. విద్యుత్ సమస్య లేకుండా సిబ్బంది చర్యలు తీసుకొన్నారు.

రామసముద్రంలో..

రామసముద్రం : మండలంలో బుధవారం వేకువజామున ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో వాతావరణం కొంత చల్లబడటంతో ఉక్కపోతలో ఉన్న ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గత కొంత కాలంగా ఉక్కపోతకు ప్రజలు తట్టుకోలేక తల్లడిల్లిపోయారు. అంతే కాకుండా ఈదురుగాలులకు గోసువారిపల్లిలో రైతు నారాయణకు చెందిన పాడి ఆవుపై షెడ్డుపై ఉన్న రేకు వచ్చి పడటంతో పాడి ఆవు గాయపడింది. అలాగే వరదారెడ్డికి చెందిన షెడ్డు ముందర, షెడ్డుపై రేకులు గాలికి ఎగిరిపోయాయి. సుమారు రూ. 70వేలు నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు. అలాగే పంట పొలాలు ఈదురుగాలులకు నేలకొరిగాయి. టమాట, మొక్కజొన్న, వరి తదితర పంటలు నేలకొరగడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **P.DWARAKANATHA REDDY** S/o.Late **P.LAKSHMANA REDDY @P.LAKSHMU REDDY, D.No. 1-97,Yerrathivaripalli (village),Sadum-517123**

Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY-2024**

*Name of Constituency: **162-THAMBALLAPALLE ASSEMBLY CONSTITUENCY**

I, **P.DWARAKANATHA REDDY** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts No and brief description of offence(s)
1.	Addl Judicial Magistrate of Court, Punganur	C.C.No. 290/ 2018	Pending	**SECTION 147,148,153A,354 AND 353** First Class **149 IPC on 14.08.2018,11 am at** Suraiahgaripalle, H/O.Somala mandal.The Accused an formed them selves were into unlawful assembly with a common object and armed with deadly weapons like stones & sticks and beat K.Sreenivasulu Naidu with stones and Prasad caught hold of tuft of madhulatha and attacked munichandra iah and others and pushed police personal with out carring their words hence the offence.
2.	Senior Civil judge piler	SC NO. 324/2017	Pending	**147,148,324,427,506 and 307149 IPC. On 27.08.2013 at about 6 PM at** near Vinayaka Public School, Sodam village and Mandal.The accused were criminally assault ed on the complainant and his followers with rods, sticks and stones etc.,and caused bleeding injury on his left hand with intent to kill him and car also damaged glass of com plainant's due to **Political rivalry**

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s)& punishment imposed	Maximum Punishment Imposed
	NIL	NIL	NIL

P.DWARAKANATHA REDDY S/o. P.Lakshmu Reddy
D.No. 1-97,Yarrathivaripalle, Sodum - 517123, ✆ 94910 30131